క్లుప్తంగా

మార్కెట్ వైస్‌చైర్మన్‌కు ఘన సన్మానం



బషీర్‌ను సన్మానిస్తున్న నాయకులు

కోదాడ : కోదాడ వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్‌గా నియమితులైన మైనార్టీ నాయకుడు బషీర్‌ను ఆదివారం స్థానికంగా పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం వైస్‌చైర్మన్ బషీర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి తాను అందించిన సేవలకు తగిన గుర్తింపు వచ్చిందని, తనకు ఈ పదవి ఇచ్చిన ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అజ్మత్‌అలీ, ఎహ్మత్‌అలీ, మసీదు కమిటీ చైర్మన్ మహ్మద్, బాజాన్, ఉద్దండు, అబ్బు, శివరామయ్య, నరసింహారావు, కత్తి సైదులు, ఖాజాబాయ్ పాల్గొన్నారు.

యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

మఠంపల్లి : యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్ కోరారు. ఆదివారం మండలంలోని చెన్నాయిపాలెంలో స్థానిక యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగు, దుర్గయ్యగౌడ్, ప్రేమ్‌కుమార్, బాలకృష్ణ, ఈశ్వర్‌నాయక్ పాల్గొన్నారు.

మార్కెట్ చైర్‌పర్సన్ దంపతులకు సన్మానం

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన వేపూరి తిరుపతమ్మసుధీర్ కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్‌గా ఇటీవల నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారిని కాంగ్రెస్ మండల నాయకులు ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో నాగిరెడ్డి లింగారెడ్డి, అలుగుబెల్లి జైపాల్‌రెడ్డి, నీలకంఠం వెంకటేశ్వర్లు, సైదులు, కోటయ్య, అంజయ్య ఉన్నారు.

వెంకటనర్సమ్మ మృతి సంతాపం

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన ఎనుగుల వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావుల మాతృమూర్తి వెంకటనర్సమ్మ ఇటీవల మృతి చెందింది. ఆదివారం ఆమె దశదినకర్మలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, మాజీ ఎమ్మెల్యే వి.చందర్‌రావు, టీపీసీసీ డెలిగేట్ సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నరాల రుక్కారావు, కాంగ్రెస్ నాయకులు ఉప్పల యుగంధర్‌రెడ్డి, సైదులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహిళ కడుపులో నుంచి కణితి తొలగింపు

హుజూర్‌నగర్ : మహిళ కడుపులో ఉన్న 6.5కేజీల కణితిని వైద్యులు ఆదివారం శస్త్రచికిత్స చేసి తొలగించారు. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన అంకతి వీరమ్మ కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడుతోంది. దీంతో ఆమె ఇటీవల పట్టణంలోని శ్వేత ఆసుపత్రిలో వైద్యం కోసం రావడంతో వైద్యులు ఆమెకు స్కానింగ్, ఇతర పరీక్షలు చేసి కడుపులో కణితి ఉన్నట్లు గుర్తించారు. అనంతరం డాక్టర్ సునీల్‌కుమార్, డాక్టర్ శ్వేత అట్లూరి శస్త్రచికిత్స చేసి కడుపులో ఉన్న 6.5కేజీల కణితిని తొలగించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

వైభవంగా నగర సంకీర్తన



నగర సంకీర్తనలో పాల్గొన్న భక్తులు

మఠంపల్లి : మండల కేంద్రంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో అయోధ్యలో బాలరాముడు విగ్రహ ప్రతిష్ఠ జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆదివారం మహిళలతో కలిసి మంగళహారతులతో నగర సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని దేవాలయాలలో పూజలు చేపట్టారు. అనంతరం శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో భక్తులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల అరెస్టు

నడిగూడెం : భువనగిరి జిల్లాలో బీఆర్‌ఎస్ కార్యాలయంపై జరిగిన దాడికి నిరసనగా మండలం నుంచి భువనగిరి వెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులను ఆదివారం స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ అయిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, అనంతుల ఆంజనేయులు, ఉపేందర్, వెంకటేశ్వర్లు, సుధాకర్, పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

కార్మికులకు రూ.12వేలు ఇవ్వాలి

గరిడేపల్లి : భూమి లేని వ్యవసాయ కార్మికులందరికీ ప్రభుత్వం సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం, సుభాస్‌నగర్, లక్ష్మీపురం గ్రామాలలో భూమిలేని వ్యవసాయ కార్మికుల జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

హుజూర్‌నగర్ : యువతకు స్ఫూర్తి ప్రదాత, చరిత్ర మరువని మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద అని స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు పశ్య శ్రీనివాసరెడ్డి, నల్లగొండ జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డరోడ్డు వద్ద ఉన్న వివేకానంద కాంస్య విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. గుండా రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, ఎస్.నరేందర్‌రెడ్డి, గెల్లి అప్పారావు, కుక్కడపు రామ్మోహన్‌రావు, అంకతి అప్పయ్య, బొంత రామిరెడ్డి, తండు సైదారత్నం, పొట్టుముత్తు దయానంద్, సోమలక్ష్మి, పాలిశెట్టి లక్ష్మీనరసింహారావు, కోటా సూర్యప్రకాష్‌రావు, మాశెట్టి అనంతరాములు, తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జీవితం ఆదర్శం

కోదాడరూరల్ : స్వామి వివేకానంద జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారాంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రంథాలయంలో స్వామి వివేకానంద జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు, సుమన్‌రెడ్డి, బండి చిన్నకోటయ్య, సత్యం, చెన్నయ్య తదితరులు ఉన్నారు.

తొగర్రాయిలో..

మండలంలోని తొగర్రాయిలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన జడ నాగలక్ష్మి, వట్టికూటి వెంకటేష్‌లను సన్మానించారు. కార్యక్రమంలో యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నందుల లక్ష్మీనరసింహశాస్త్రీ, కాశయ్య, ఖాసీంబాబా, యశ్వంత్, రామ్ ఉన్నారు.

ఆదర్శప్రాయుడు వివేకానంద

చిలుకూరు : నేటి యువతకు స్వామి వివేకానంద ఆదర్శప్రాయుడని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సీపీఐ భవన్‌లో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు.అనంతరం వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు అనంతుల రాము, నాయకులు వినకల్లు సాయికుమార్, సాయి పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

గరిడేపల్లి : మండల పరిధిలోని కీతవారిగూడెంలో గ్రామయువత ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో యువకులు గుండు వంశీ, పోలంపల్లి వేణు, దాసరి నాగేంద్రబాబు, బొల్లెపల్లి కిరణ్, ముత్తినేని వినోద్, నాగేంద్రచారి ఉన్నారు.



హుజూర్‌నగర్ : స్వామి వివేకానంద జయంతిలో పాల్గొని మాట్లాడుతున్న నాయకులు

వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలి

మునగాల : భారతదేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు తెలియజేసిన స్వామి వివేకానంద మన దేశంలో పుట్టడం ఎంతో గర్వించదగ్గ విషయమని, ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని స్వామి వివేకానంద యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పెద్ది నాగరాజుగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని నర్సింహులగూడెంలో గ్రామానికి చెందిన యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఎస్‌ఐ ఉయ్యాల ఉపేందర్, యూత్ ప్రధాన సలహాదారుడు, మాజీ యూత్ అధ్యక్షుడు మెంటిబోయిని మజీద్, ఉపాధ్యక్షుడు ముసుకు ఫణీందర్, సభ్యులు ముసుకు అనిల్, ఉయ్యాల ఉమేష్, అభిలాష్, దొడ్డ మహేష్, వినయ్, పెద్ది సంపత్ పెద్ది భీముడు, పెద్ది సురేష్, చింతలపాటి అనిల్, కొప్పెర క్రాంతి పాల్గొన్నారు.



గరిడేపల్లి : కీతవారిగూడెంలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వివేకానందుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.విజయనాయక్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు జాన్‌పాషా, కర్నాటి శ్రీధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.



కోదాడరూరల్ : గణపవరంలో నివాళులర్పిస్తున్న నాయకులు



చిలుకూరులో చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



మునగాల : నర్సింహులగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న సభ్యులు

నర్సింహారెడ్డికి డాక్టరేట్



నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాయామ అధ్యాపకుడిగా పనిచేసిన, తెలంగాణ వ్యాయామ అధ్యాపకుల సంఘం మాజీ అధ్యక్షుడు పటేల్ నర్సింహారెడ్డికి ఆదివారం డాక్టరేట్ లభించింది. బొంబాయిలో జరిగిన కార్యక్రమంలో మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీలో క్రీడా విభాగంలో డాక్టరేట్ ఆఫ్ ఫిలాసఫీలో యూనివర్సిటీ వీసీ డాక్టర్ సోఫిక్ నుంబాని ఆయనకు డాక్టరేట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు వ్యాయామ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, అభినందనలు తెలిపారు.

జాతీయస్థాయి పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, పీడీ, పీఈటీలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ దున్న వెంకటేశ్వర్లు ఆదివారం పేర్కొన్నారు. 9వ తరగతి విద్యార్థి కె.ప్రవీణ్ జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో జరుగుతున్న 68వ జాతీయ స్థాయి పోటీల్లో (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) 100 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్‌మెడల్ సాధించినట్లు తెలిపారు. అదే విధంగా పదోతరగతి విద్యార్థి పి.నరేందర్ మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచారని, మరో విద్యార్థి ఉపేందర్ ఇటీవల తమిళనాడులో జరిగిన రెజ్లింగ్‌లో కాంస్యం సాధించినట్లు పేర్కొన్నారు. విజేతలను ప్రిన్సిపాల్‌తో పాటు పీడీ ఆంజనేయులు, పీఈటీ రాములు అభినందించారు

స్థానిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తాచాటాలి

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



చిలుకూరు : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

చిలుకూరు : త్వరలో జరిగే గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నాయకులు తమ సత్తాచాటాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని జానకీనగర్ గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి వచ్చే స్థానిక ఎన్నికల్లో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను కై వసం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మోసపూరిత హామీలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు. రైతుబంధు ఎకరానికి రూ.15వేలు ఇస్తామని చెప్పి నేడు రూ.12వేలు ఇస్తామని ప్రకటించారని మండిపడ్డారు. ఆ నగదు కూడా నేటి వరకు రైతుల ఖాతాల్లో వేయలేదని, ఈ ఏడాది రెండు పంటలకు ఒకే సారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. వెంటనే పార్టీ మండల స్థాయి కమిటీలను, గ్రామ కమిటీలను త్వరలో పూర్తి చేయాలని మండల నాయకులకు సూచించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అక్కినపల్లి జానకీరామాచారి, అంబాల రాంబాబు, సహకార సంఘం చైర్మన్ అలసకాని జనార్దన్, పార్టీ జిల్లా, మండల నాయకులు కస్తూరి నర్సయ్య, దొడ్డా సురేష్‌బాబు, భట్టు శివాజీనాయక్, షేక్ జానిమియా, కుర్రా అచ్చయ్య, కడియాల వెంకటేశ్వర్లు, తాళ్లూరి శ్రీను, దొంగరి వెంకటేశ్వర్లు, షేక్ పాషా, నాగరాజు, వెంకటయ్య, చిన రాములు, వీరయ్య, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ బస్సులపై కేసు నమోదు

- 29 బస్సులకు రూ.1.84లక్షల జరిమానా



ప్రైవేట్ బస్సులను తనిఖీ చేస్తున్న చెక్‌పోస్టు అధికారులు

కోదాడరూరల్: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం అంతర్ రాష్ట్ర ఆర్టీఏ చెక్‌పోస్టు అధికారులు ఆదివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా నిబంధలు పాటించని 29 ప్రైవేట్ బస్సులపై కేసు నమోదు చేసినట్లు చెక్‌పోస్టు ఎంవీఐ ఎస్‌కే రాజమహ్మద్ తెలిపారు. సరైన పత్రాలు లేని, నిబంధనలకు విరుద్ధంగా పలు వస్తువులను తరలిస్తున్న బస్సులకు రూ.1,84,130 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా బస్సుల్లో ఎక్కువ చార్జీలు వసూలు చేస్తున్నారా అని ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో ఎంవీఐ కె. శ్రీనివాస్, ఏఎంవీఐ సాయిప్రసాద్, కానిస్టేబుళ్లు చిన్నిబాబు, అశోక్, దేవేందర్, సిబ్బంది నాగరాజు, రాజ్‌కుమార్ ఉన్నారు.

8గంటల పనివిధానాన్ని అమలు చేయాలి



సెమినార్‌లో మాట్లాడుతున్న నాగన్నగౌడ్

హుజూర్‌నగర్ : పని ఒత్తిడులను తగ్గించుకునే విధంగా ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని ఐఎన్‌టీయూసీ జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ యరగాని నాగన్నగౌడ్ అన్నారు. జపాన్ ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఫెడరేషన్ (జేఐఎల్‌ఏఎఫ్), ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టీయూసీ) సమన్వయంతో శనివారం రాత్రి విజయవాడలో ఏపీ, తెలంగాణలోని వివిధ పరిశ్రమలకు సంబంధించిన యూనియన్ నాయకులకు రెండు రోజుల సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయనకు శిక్షణ ధృవపత్రాలు సర్టిఫికెట్స్ అందజేశారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



కాలిబూడిదైన ఇల్లు

మఠంపల్లి: మండలంలోని వరదాపురం గ్రామానికి చెందిన చీపిరి లింగస్వామి ఇల్లు ఆదివారం షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. లింగస్వామి కుటుంబ సభ్యులు కూలీ పనులకు వెళ్లిన సమయంలో సర్వీస్ వైరు ద్వారా షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంట్లోని వస్తువులు, నగదు, బియ్యం, దుస్తులు కాలిబూడిదయ్యాయి. రూ.లక్ష ఆస్తి నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు లింగస్వామి కోరుతున్నాడు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

కోదాడరూరల్: రోడ్డు వెంట గోరింటాకు కోస్తున్న మహిళ మెడలోని బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు లాక్కెళ్లారు. ఈ ఘటన కోదాడ పట్టణ పరిధిలోని నయనగర్‌లో ఆదివారం జరిగింది. నయనగర్‌కు చెందిన నలమోతు రమాదేవి రోడ్డు వెంట గోరింటాకు కోస్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె మెడలోని ఆరు తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయారు. ఆమె మెడకు గాయాలయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కోదాడ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు



కోదాడరూరల్‌లో..

కోదాడ : పట్టణంలోని ఈవీరెడ్డి డిగ్రీ కళాశాలలో 1999–2002విద్యాసంవత్సరంలో డిగ్రీ చదివిన విద్యార్థులు ఆదివారం స్థానికంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 25సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాటి గురువులను, ఏఓ ఎస్‌ఎస్. రావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : పట్టణంలోని ప్రతిభ పాఠశాలలో 1999–2000విద్యా సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం స్థానికంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. 25ఏళ్ల తర్వాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు ఒకరిని ఒకరు అప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థి, కొడంగల్ మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

మునగాల : మండల కేంద్రంలోని ది మునగాల పబ్లిక్‌స్కూల్‌లో 2003–2004విద్యా సంవత్సరంలో పదోతరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. 20ఏళ్ల తర్వాత వారు కలుసుకొని ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు వెలిశెట్టి వెంకటేశ్వర్లు, సుభాస్ చంద్రబోస్, గోపాల్‌రావు, సత్యనారాయణ, సంజీవరెడ్డి, పూర్వ విద్యార్థులు బసవయ్య, పుల్లయ్య, రఘుకుమార్, రాకేష్, సుధీర్, సుమన్, ఉపేంద్రచారి, రఫీ పాల్గొన్నారు.

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2007–08 సంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు స్థానిక పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 17సంవత్సరాల తర్వాత కలుసుకుని తమ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మునగాల : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



మేళ్లచెరువు : సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి



కోదాడరూరల్ : విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు, నిర్వాహకులు

కోదాడరూరల్ : సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని 22వవార్డు శ్రీసాయినగర్‌లో ఏర్పాటు చేసిన ముగ్గులను పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, గ్రంథాలయ కమిటీ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, వైస్‌చైర్మన్ కందుల కోటేశ్వరరావు, రూరల్ సీఐ రజితారెడ్డి, నిర్వాహకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పత్తిపాక జనార్దన్, మాజీ సర్పంచ్‌లు ఏర్నేని బాబు, పార సీతయ్య, ప్రసాద్‌రెడ్డి, రహీం, వీరారెడ్డి, అనురాధ ఉన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

హుజూర్‌నగర్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని టీచర్స్‌కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగవల్లులు తీర్చిదిద్దారు. అనంతరం విజేతలకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాటి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎస్ఎన్ రాజు, కమిటీ సభ్యులు, స్థానికులు మహిళలు పాల్గొన్నారు.

వాసవీక్లబ్, వనితా క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో..



హుజూర్‌నగర్ : టీచర్స్ కాలనీలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



మోతె : ముగ్గులను పరిశీలిస్తున్న సంతోష్‌రెడ్డి

స్థానిక సాయిబాబా గుడి ప్రాంగణంలో వాసవీ, వనితా క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలతో పాటు పాల్గొన్న వారికి కన్సోలేషన్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గెల్లి రవి, ఆర్.విజయలక్ష్మి, వి.లోకేష్‌రావు, పి.సతీష్, వెంకయ్య, పాపారావు, వెంకటేశ్వర్లు రూపీ, ప్రవళిక, రామ్‌నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

మోతె : మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు మండల సమన్వయ కమిటీ చైర్మన్ కొండపల్లి సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చెస్‌పోటీల్లో ప్రథమ బహుమతి

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లిలో గల శ్రీవేణుగోపాలస్వామి దేవాలయ ఆవరణలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న మండల స్థాయి సీనియర్స్, జూనియర్స్ చెస్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీల్లో మండలంలోని యాతవాకిళ్లకు చెందిన కుక్కల నాగరాజుకు సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతిగా రూ.5,016లు షీల్డును అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కొండేటి రాంరెడ్డి, నిర్వాహకులు వీరంరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇప్పించాలని వినతి

నేరేడుచర్ల : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ నేరేడుచర్లకు వచ్చిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆదివారం స్థానిక జర్నలిస్టులు, టీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో టీయూడబ్ల్యూజే నాయకులు దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, అలక సైదిరెడ్డి, టీఎస్ స్వామి, ఈగ శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు ఉన్నారు.

ఆలయ నూతన కమిటీ ఎన్నిక

గరిడేపల్లి : మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో గల శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఆలయ అధ్యక్షుడిగా జుట్టుకొండ చంద్రయ్య, ఉపాధ్యక్షుడు తొడుపునూరి కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షుడు పాలెల్లి సూరయ్య, కార్యదర్శి కీత శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మేళ్లచెరువు రామమూర్తి, ముఖ్య సలహాదారులుగా రాయప్రోలు శ్రీరామయ్యశర్మ, కార్యనిర్వాహక సభ్యులుగా దాత కీత కోటయ్య, ఓరుగంటి వెంకటరమణ, రావుల రామయ్య, తుమ్మల వెంకటేశ్వర్లు, మైలారిశెట్టి భద్రయ్య, గుండు సైదయ్య, రేఖ సోమయ్య, రుద్ర వెంకటేశ్వర్లు, కొంగరి శ్రీనివాస్, బాల్దూరి అంజయ్య, శ్రీనివాస్, ఉద్దేజు మణిశంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.